## క్లుప్తంగా

### అంకాళమ్మ ఆలయానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న కిషోర్ రెడ్డి

ఏర్పేడు: మండలంలోని పెనుమల్లంలో గురువారం అంకాళమ్మ ఆలయ నిర్మాణానికి మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి భూమి పూజ చేశారు. గ్రామస్తులు విరాళాలు సేకరించి ఆలయాన్ని నిర్మాణానికి పూనుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు హరి ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్, రమేష్, రవి, మోహన్, కృష్ణయ్య, శంకరయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వేడుకగా మాతమ్మ తిరునాళ్ల


మాతమ్మ ఊరేగింపు

పిచ్చాటూరు: మండలంలోని ఓబుల్‌రాజు కండ్రిగలో గురువారం మాతమ్మ తిరునాళ్లను వేడుకగా నిర్వహించారు. బుధవారం రాత్రి మాతమ్మను గజ మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రంతా వీధుల్లో ఊరేగించారు. భక్తులు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. గురువారం మాతమ్మను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఏర్పాట్లను గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

### గడ్డివామి దగ్ధం

ఏర్పేడు: ఆగంతకులు దుశ్చర్యతో గడ్డివామి దగ్ధమైన సంఘటన గురువారం మండలంలోని కందాడు పంచాయతీ వెంకటాపురంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం..గ్రామానికి చెందిన రైతు ప్రతాపరాజు తమ ఇంటి వద్ద 7 ఎకరాల గడ్డిని వామి వేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో మంటలు రేగి గడ్డివామి పూర్తిగా దగ్ధమైంది. శ్రీకాళహస్తి అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేవేళకు వామి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంతో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు.

### ఘనంగా ఐఓబీ వార్షికోత్సవం


చెట్టియార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్

రేణిగుంట: ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు 56వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రేణిగుంట శాఖ కార్యాలయంలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు చిదంబరం చెట్టియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బ్యాంకు సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రూ.110కోట్ల టర్నోవర్‌తో ప్రజలకు, ఖాతాదారులకు సేవలందిస్తున్నామన్నారు. లక్ష వరకూ ఖాతాదారులున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ జూలియన్‌రాజు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

### బాల కార్మిక చట్టం అమలుకు సహకరించండి

శ్రీకాళహస్తి: బాలకార్మిక చట్టం అమలుకు సహకరించాలని న్యాయవాది అరుణ్ కోరారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వరాలయం పరిసర ప్రాంతాల్లో భక్తులు, యాత్రికులకు అవగాహన కల్పించారు. అరుణ్ మాట్లాడుతూ, చిన్న పిల్లలను స్కూళ్లలో చదివించాలేగానీ ఎవరైనా పనికి పెట్టుకుంటే శిక్షలు తప్పవని హెచ్చరించారు. పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

### 'అమృత్ సరోవర్' పనుల తనిఖీ


అముదూరులో అమృత్ సరోవర్ వివరాల బోర్డు వద్ద కూలీలతో జిల్లా తనిఖీల బృందం

ఏర్పేడు: మండలంలోని అముదూరు, పాగాలి, బండారుపల్లెలో గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేస్తున్న 'అమృత్ సరోవర్' పనులను జిల్లా తనిఖీల బృందం గురువారం పరిశీలించింది. అమృత్ సరోవర్ ఇన్‌లెట్, అవుట్‌లెట్, కట్ట బలోపేతానికి చర్యలు, లోతు, నీటి సామర్థ్యం, సరోవర్ జలాలు వేటికి వినియోగిస్తున్నారు? గట్టుపై మొక్కలు..సమాచారం వివరాలు తెలిపే బోర్డు మొదలైనవి ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. త్వరలో కేంద్ర బృందం పరిశీలిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా తనిఖీల బృందం అధికారులు హరిప్రియ, వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ గిడ్డయ్య, ఈసీ బాలాజీరావు, ఏపీఓ దేవరి, సాంకేతిక సహాయకుడు మనోహర్, క్షేత్ర సహాయకులు రవిచంద్ర, వెంకటేష్, కూలీలు పాల్గొన్నారు.

### ముళ్ల చెట్ల తొలగింపు

రేణిగుంట: అర్హులైన నిరుపేదలకు ఇళ్లస్థలాల పంపిణీ కోసం గురువారం తహసీల్దార్ శివప్రసాద్ మండలంలోని ఎల్లమండ్యం పంచాయతీ అడుసుపాళెం సమీపంలో ప్రభుత్వ భూమిని గుర్తించి ముళ్ల చెట్లు తొలగించారు. సుమారు 20 ఎకరాల భూమికి సంబంధించి కొందరు రైతులు గతంలో కోర్టుకు వెళ్లారు. అయితే కోర్టు పరిధిలో ఉన్న భూమిని మినహా మిగిలిన 13 ఎకరాల భూమిలోని ముళ్ల చెట్లను జేసీబీ సాయంతో తొలగించారు. పోలీసు బలగాలతో చేరుకున్న రెవెన్యూ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముళ్ల చెట్లను తొలగించి చదు ను చేశారు. కార్యక్రమంలో సర్వేయర్ సురేష్‌బాబు, ఆర్‌ఐ దిలీప్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ధ్యేయం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


పథకాల లబ్ధిని గ్రామస్తులకు వివరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి : మహిళా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని రాచగున్నేరి, వంకాలమిట్ట, దళితవాడ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆయన పలకరించారు.

ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. అర్హులైప్పటికీ సాంకేతిక కారణాలతో పథకాల ఫలాలు అందని పక్షంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వ పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ నవరత్నాల సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. తమ కుటుంబం కూడా ప్రజా సేవకు అంకితమైందన్నారు. సమస్యలున్న పక్షంలో పట్టణంలోని తన కార్యాలయంలో కూడా తెలియజేయవచ్చన్నారు.

**ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు**

గ్రామంలో ప్రధానంగా మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని దీనిని పరిష్కరించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. తమకు పింఛన్లు రద్దు చేశారని, వాటిని పునరుద్ధించాలని ఎమ్మెల్యేను మరికొందరు కోరారు. సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో రామచంద్రయ్య, భాస్కరయ్య, మస్తానయ్య, సురేష్, ముని, రామయ్య, సోమశేఖర్, రవి, డాక్టర్ బాబు, మోహన్, పాపయ్య, కృష్ణారెడ్డి, పసల క్రిష్ణయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గడప గడపకు..

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం మేజర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి తెలిపారు. వడ్డిపాళెం, శాటిలైట్ కాలనీ, వరదయ్యపాళెం దళితవాడ, అరుంధతివాడ, బలిజపాళెంలో ఎమ్మెల్యే పర్యటిస్తారని ఆయన చెప్పారు.

**పెద్దకన్నలిలో..**

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి సచివాలయం పరిధిలోని పెద్దకన్నలి, ఎస్టీ కాలనీ, కొత్తకన్నలి, కన్నలి దళితవాడలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిర్వహిస్తారని మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యేకు మార్కెట్ కమిటీ ఆహ్వానం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరు కావాలని కమిటీ సభ్యులు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డిని ఆహ్వానించారు. గురువారం వారు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానాంబవారి దాస్(మధురెడ్డి,), సభ్యులు లక్కమనేని శ్రీకృష్ణ, నాదముని రెడ్డి, కన్నమ్మ, మంజుల, అంబుజ, రఘు, కేశవరెడ్డి, సుబ్రహ్మణ్యం, దుర్గయ్య, హేమలత, కోటయ్య, సరస్వతి, అమరావతి, సుజాత, మునిరాజాపాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన

శ్రీకాళహస్తి: ప్రధానమంత్రి ఉపాధి పథకం(పీఎంఇజీపీ)పై గురువారం శ్రీకాళహస్తి వెలుగు కార్యాలయంలోని స్త్రీ శక్తి భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ జ్యోతి మాట్లాడారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు, మార్కెటింగ్, ప్రాజెక్టు రిపోర్ట్ ఆన్‌లైన్ దరఖాస్తు విధానంపై అవగాహన కల్పించారు. అలాగే పీఎంఇజీపీ నోడల్ అధికారి కోటిరెడ్డి మాట్లాడుతూ, ఉత్పత్తి రంగం పరిశ్రమకు రూ.50 లక్షలు, సేవా రంగం పరిశ్రమల స్థాపనకు రూ.20 లక్షల వరకు బ్యాంకు రుణం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధికారులు మురళి, వరప్రసాద్ పాల్గొన్నారు.

## 6 నుంచి రేణుకా మాతా వార్షిక బ్రహ్మోత్సవాలు


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ మునివెంకట్రామిరెడ్డి

రేణిగుంట: మండలంలోని దిగువ మల్లవరం అరుంధతీవాడలో రేణుకా మాతా అమ్మవారి దేవస్థానం 61వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. గురువారం ఆలయ ఆవరణలో ఆర్.మల్లవరం సర్పంచ్ ఆవుల మునివెంకట్రామిరెడ్డి వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ మర్రాల రవిబాబు, ఎల్.రమణారెడ్డి, పినపెద్ద సి.చిన్నయ్య, రమణయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రుయాకు వెళ్లి పింఛను పంపిణీ


ఈశ్వరమ్మకు పింఛను అందజేస్తున్న వలంటీర్

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు ఎస్సీ కాలనీకి చెందిన ఈశ్వరమ్మ(45) కిడ్నీవ్యాధితో బాధపడుతూ రెండు రోజుల నుంచి తిరుపతి రుయాలో చికిత్స పొందుతోంది. ఇది తెలుసుకున్న వలంటీర్ మల్లికార్జున్ అక్కడి వెళ్లి, వేలిముద్రలు తీసుకుని ఆమెకు నగదు అందజేశాడు.

**బీఎస్ కండ్రిగలో..**


బీఎన్‌కండ్రిగ: కంచనపుత్తూరు పింఛన్ పంపిణీ చేస్తున్న సర్పంచ్ స్వప్న

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో గురువారం ఉదయం సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ల నగదు అందజేశారు. కమనంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కంచనపుత్తూరు గ్రామాల్లో సాయంత్రంలోపు 100 శాతం పింఛన్ల పంపిణీ చేశారు. మండలంలో 98 శాతం పింఛన్ పంపిణీ పూర్తి అయిందని ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు తెలిపారు.

# నందీశ్వరునికి ప్రదోష పూజలు


సురుటుపల్లెలో నందీశ్వరుడి విగ్రహానికి హారతి ఇస్తున్న అర్చకులు

పిచ్చాటూరు: త్రయోదశి పురస్కరించుకుని నాగలాపురం మండలం సురుటుపల్లె శ్రీ పళ్లికొండేశ్వరాలయంలో గురువారం భక్తిప్రపత్తులతో ప్రదోష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని స్వయంభు శ్రీ వాల్మీకేశ్వర స్వామికి అభిముఖంగా ఉన్న నందీశ్వరుని వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం పలు రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాలు నడుమ నందీశ్వరునికి కొబ్బరి కాయలు కొట్టి, కర్పూర హారతులతో నైవేద్యం సమర్పించారు. అంతకు ముందు ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. శివపార్వతుల ఉత్సవమూర్తులకు ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు.

**సోమనాథేశ్వరాలయంలో..**

మండలంలో సిద్ధిరాజుకండ్రిగలోని శ్రీ పార్వతీ సమేత సోమనాథేశ్వరాలయంలో గురువారం బసవన్నకు ప్రదోష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో నందీశ్వరుని విశేషంగా అలంకరించి నైవేద్యం సమర్పించారు. ఆలయ ధర్మకర్త జ్యోతిరాజు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## విద్యాకానుక కిట్ల పరిశీలన


జగనన్న విద్యా కానుకలను పరిశీలిస్తున్న అధికారులు

బుచ్చినాయుడుకండ్రిగ: జగనన్న విద్యా కానుక పథకం విద్యార్థులకు ఓ వరమని తహసీల్దారు హనుమాన్‌నాయక్ అన్నారు. గురువారం ఆయన ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు, ఎంఈఓ రవీంద్రనాథ్‌తో కలసి స్థానిక జెడ్పీ హైస్కూలులో మండలంలోని స్కూళ్లకు సరఫరా చేయడానికి నిల్వ చేసిన «విద్యాకానుక» పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, షూస్, సాక్స్, నిఘంటువులు, యూనిఫాం, బ్యాగులు మొదలైన వాటిని పరిశీలించారు. డ్రాపౌట్స్‌ను సైతం గుర్తించి స్కూళ్లలో చేర్పించేలా పిల్లల తల్లిదండ్రుల్లో చైతన్యం తేవాలని టీచర్లకు సూచించారు. స్కూళ్ల పునఃప్రారంభం రోజునే విద్యాకానుక కిట్లను విద్యార్థులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకటసుబ్బయ్య, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# అనధికారిక టపాసుల గోడౌన్‌పై కేసు


ఎల్లకట్టవలో టపాకాయల గోడౌన్‌లో పోలీసులు స్వాధీనం చేసుకుంటున్న పేలుడు పదార్థాలు

వరదయ్యపాళెం: మండలంలోని ఎల్లకట్టవలో అనధికారికంగా నిర్వహిస్తున్న టపాసుల తయారీ కేంద్రం, గోడౌన్ నిర్వాహకుడు వీరరాఘవులుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఆ గోడౌన్‌లో గురువారం సంభవించిన అగ్నిప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం, మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలవడంపై విచారణ చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పా రు. అలాగే వీరరాఘవులు ఇంటి వద్ద ఉన్న 50కేజీల బరువు కలిగిన టపాకాయలు, గోడౌన్ వద్ద ఉన్న పేలుడు పదార్థాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

**శవ పంచనామా పూర్తి**

ప్రమాదంలో మృతి చెందిన నాగేంద్ర, ఏడుకొండలు, శంకరయ్య మృత దేహాలకు గురువారం సాయంత్రం శవ పంచనామా అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు అప్పగించారు. వాస్తవానికి ఉదయమే శవపంచనామా చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం తమ కుటుంబాలను ఆదుకుంటే గానీ శవ పంచనామాకు అంగీకరించేది లేదని మృతుల కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదిమూలం చొరవతో ప్రభుత్వం నుంచి రూ. 5లక్షలు ఎక్స్‌గ్రేషియా పంపిణీ చేయడంతో వారు శవపంచనామాకు అంగీకరించి దహన సంస్కారాలు పూర్తి చేశారు.

**టపాకాయల గోదాము తనిఖీ**

ఏర్పేడు: మండలంలోని పల్లంపేట వద్ద అయ్యప్ప క్రాకర్స్ గోదామును రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ గురువారం తనిఖీ చేశారు. టపాకాయల గోదాము లైసెన్స్, నిల్వ చేసిన టపాకాయలను పరిశీలించారు. ఎండతీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రమాదాలకు తావివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐ శ్రీహరి, పోలీసులు పాల్గొన్నారు.

**బాణసంచా దుకాణం సీజ్**

శ్రీకాళహస్తి: పట్టణంలో ఓ బాణసంచా దుకాణాన్ని అధికారులు గురువారం సీజ్ చేశారు. బుధవారం వరదయ్యపాళెంలో జరిగిన అనధికార టపాసుల గోడౌన్‌లో పేలుళ్ల ఘటనపై అప్రమత్తమైన అధికారులు పట్టణంలో బాణసంచా గోదాములను తనిఖీ చేశారు. మహేంద్రరెడ్డి అనే వ్యాపారి నిర్వహిస్తున్న ఒక గోదాముకు సంబంధించి లైసెన్సు గడువు మార్చిలో ముగిసింది. దీంతో ఆ గోదామును సీజ్ చేశారు. మరో ముగ్గురిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపారు.

# శ్మశాన స్థలం ఆక్రమణపై ఆందోళన


పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నైనారుకండ్రిగ వాసులు

నారాయణవనం: రెండు పంచాయతీల శ్మశాన స్థలాన్ని కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకుని అప్పగించాలని మండలంలోని నైనారుకండ్రిగ ప్రజలు గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అరుణానది తీరంలో శ్మశానంగా వాడుకుంటున్న నది పొరంబోకు స్థలాన్ని ఆక్రమించుకున్న రైతుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ, నైనారుకండ్రిగకు సమీపంలోని సర్వే నంబరు 101/1ఎ లో 5.66 ఎకరాల నది పొరంబోకు స్థలంలో నైనారుకండ్రిగ, తుంబూరు, కృష్ణమరాజులకండ్రిగ, మిట్టనైనారుకండ్రిగ, ఆది ఆంధ్రవాడ, ఎస్టీ కాలనీ వాసులు శ్మశానంగా దశాబ్దాల నుంచి వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. నైనారుకండ్రిగకు చెందిన గౌరి, విజయకుమార్, సాయిప్రసాద్ ఆ స్థలాన్ని ఆక్రమించుకోవడంతో సమస్యలు తలెత్తాయన్నారు. ఎవరైనా మరణిస్తే అంతిమ సంస్కారాల సమయంలో గొడవలు ఉత్పన్నమయ్యేవని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు సర్వే చేసి చూపిన స్థలంలో ఫెన్సింగ్ రాళ్లను నాటామన్నారు. అయితే ఆక్రమించుకున్న రైతులు జేసీబీతో సర్వే రాళ్లను తొలగించారని నిరసన వ్యక్తం చేశారు. ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గ్లాసు పాలు..ఆరోగ్యానికి మేలు


మాట్లాడుతున్న చంద్రశేఖర్

శ్రీకాళహస్తి: గ్లాసు పాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని ప్రజాప్రగతి ట్రస్ట్ కో–ఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రజాప్రగతి ట్రస్టు, మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలంలోని టీఎంవీ కండ్రిగ అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, జూన్ 1న ప్రపంచ పాల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ అని, ప్రతి ఒక్కరూ రోజూ కనీసం ఒక గ్లాసు పాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో చెంచురామిరెడ్డి పాల్గొన్నారు.

## గాలీవాన బీభత్సం

నారాయణవనం: నారాయణవనం పరిసర ప్రాంతాలలో గురువారం సాయంత్రం పెనుగాలుల వర్షానికి వృక్షాలు నేలకూలాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. సముదాయంలోని పెరటి చెట్లు నేలకొరిగాయి. అవనాక్షమ్మ ఆలయ ప్రాంగణంలోని చింత చెట్టు విరిగి ఆలయ ప్రహరీపై పడింది. రేకుల పందిళ్లు గాలికి ఎగిరిపోయాయి. అలాగే పోలీస్‌స్టేషన్ ఆవరణలోని కానుగ చెట్టు కూకటి వేర్లతో సహా నేలకూలింది. రెండు 11 కేవీ విద్యుత్ స్తంభాలు విరిగాయి. దీంతో సముదాయం సబ్‌స్టేషన్ ట్రిప్ అయింది. సబ్‌స్టేషన్ పరిధిలో గృహాలకు విద్యుత్ అంతరాయం కలిగింది. ఫీడర్లను మార్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్టు ట్రాన్స్‌కో సిబ్బంది చెప్పారు.

# ప్రభుత్వ సీఎస్ రాక


సీఎస్ జవహర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

రేణిగుంట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డికి గురువారం రాత్రి రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా అధికారులు స్వాగతం పలికారు. ఆయనకు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, తిరుపతి ఆర్డీఓ కనకనరసారెడ్డి తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.

**రాష్ట్ర మంత్రికి...**

రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఐఅండ్‌పీఆర్ డీడీ కొండయ్య తదితరులు పుష్పగుచ్ఛా ఇచ్చి స్వాగతం పలికారు. అలాగే మాజీ మంత్రి పేర్ని నానికి విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. అనంతరం వారు రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్లారు.



మంత్రి వేణుగోపాలకృష్ణకు, మాజీ మంత్రి పేర్ని నానికి స్వాగతం పలుకుతున్న డీడీ కొండయ్య, ఆర్డీఓ

# స్వచ్ఛంద సంస్థలకు తోడ్పాటునిస్తాం

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


యువనేస్తం ప్రతినిధులను సన్మానిస్తున్న ఎమ్మెల్యేమధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సిపాయి

ఏర్పేడు: స్వచ్ఛంద సంస్థలకు తమవంతు తోడ్పాటునిస్తామని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజులపాలెం ఎస్టీ కాలనీలో యువనేస్తం అసోసియేషన్ సంస్థ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యంతో కలిసి ప్రారంభించారు. మూడేళ్లుగా యువనేస్తం అసోసియేషన్ గిరిజనుల అభ్యున్నతికి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూండటం అభినందనీయమన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన పేద కుటుంబాల్లో వెలుగులు నింపడానికి కృషి చేయాలని సూచించారు.

**వైఎస్సార్ సీపీలో బీసీలకు అగ్రస్థానం**

వైఎస్సార్ సీపీలో బీసీలకు అగ్రస్థానం లభించిందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిన్న అన్నింటా బీసీలకు తగిన పదవులు ఇచ్చారని, ఆయన స్ఫూర్తితోనే తామంతా ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. అనంతరం యువనేస్తం ప్రతినిధులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, జెడ్పీటీసీ తిరుమలయ్య, గొర్రెల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, వైస్ ఎంపీపీలు జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో అధ్యక్షుడు జనార్ధన్, మాజీ ఎంపీటీసీ రమణయ్య యాదవ్, వైఎస్సార్ సీపీ నాయకులు తిరుమల రెడ్డి, చెంగల్రాయులు, సర్పంచులు, యువనేస్తం అసోసియేషన్ ప్రతినిధులు మునిశేఖర్, వినోద్, జస్వంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్యాణ మండపం ఆధునికీకరణ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ ముత్యాలమ్మ ఆలయ కల్యాణ మండపం ఆధునికీకరణ పనులను గురువారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, కల్యాణ మండపాన్ని రూ.34లక్షలతో ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. టైల్స్, గ్రానైట్, స్టెయిన్‌లెస్ స్టీల్ గ్రిల్స్ తోపాటు ఏసీ సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. 45రోజుల్లో పూర్తి చేసి మధ్య తరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పలు ఆలయాల అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పవన్‌కుమార్, ప్రముఖులు పీఎం చంద్ర, వేలూరు రమేష్, ఆలయ పూజారి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ మహా కుంభాభిషేకం


సిపాయి సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని బీపీ అగ్రహారంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారాముల ఆలయ మహా కుంభాభిషేకం గురువారం ఘనంగా నిర్వహించారు. హోమపూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఆలయాభివృద్ధికి రూ.2లక్షల విరాళం అందజేసి ఆయన మాట్లాడారు. దైవ సంబంధిత కార్యక్రమాలకు తానెప్పుడూ ముందుంటానన్నారు. ఆలయ నిర్మాణం బావుందని కితాబిచ్చారు. అలాగే బియ్యపు పవిత్రారెడ్డి కూడా ఆలయాన్ని దర్శించుకున్నారు. కార్యక్రమంలో రత్నంరెడ్డి, స్వామిరెడ్డి భరత్‌రెడ్డి, కుమార్‌రెడ్డి, కుమార్‌శెట్టి, పెరుమాళ్‌రెడ్డి, ఆర్కాడు మురళి, సాయి, వినోద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పది సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జెడ్పీ హైస్కూలులో శుక్రవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నిర్వహించనున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏ, బీ పరీక్ష కేంద్రాల పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు రవి, నారాయణమ్మ, మస్తానయ్య, వెంకటకృష్ణయ్య తెలిపారు. గురువారం వారు పరీక్ష కేంద్రాల గదులను పరిశీలించారు. ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాళెం మండలాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఫెయిల్ అయిన టెన్త్ విద్యార్థులు ఇక్కడ సప్లిమెంటరీ పరీక్షలు రాయనున్నారన్నారు. స్థానిక ఏ–కేంద్రంలో 160 మంది, బీ–కేంద్రంలో 134 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారన్నారు. ఓఎంఆర్ పత్రాలు నింపే విధానంపై సూచనలు ఇచ్చారు. విద్యార్థులు నిర్దేశిత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన



నీటి నాణ్యతపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది, హాజరైన సచివాలయ పరిధిలోని ఉద్యోగులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): మండల పరిషత్ కార్యాలయంలో గురువారం తాగునీటి నాణ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాగునీటి సరఫరా, పారిశుధ్యశాఖ నీటి నాణ్యత పరీక్ష కేంద్రం శ్రీకాళహస్తి ల్యాబ్ కెమిస్ట్ బృందం ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎంఎం ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల్లో తాగునీటి నాణ్యత పరీక్షలు చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తరుణాక్షి రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మమతాబాయి, నీటినాణ్యత సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా రెజ్లర్ల పోరాటానికి మద్దతుగా ధర్నా


ధర్నా చేస్తున్న మహిళలు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి): తమపై జరిగిన లైంగిక వేధింపులకు నిరసనగా మహిళా రెజ్లర్లు ఢిల్లీలో సాగిస్తున్న ఆందోళనకు సంఘీభావంగా గురువారం తొట్టంబేడు మండల కార్యాలయం వద్ద గురువారం ఐఎఫ్‌టీయూ అంగన్‌వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్టు చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.భారతి, జిల్లా కమిటీ సభ్యురాలు పి.శోభ మాట్లాడారు. 'బేటీ బచావో– బేటీ పడావో' అని పిలుపునిచ్చే ప్రధాని మోదీకి ఢిల్లీలో మహిళా రెజ్లర్లు చేస్తున్న పోరాటం కనిపించలేదా? అని ప్రశ్నించారు. పని చేసే ప్రాంతంలో మహిళా కార్మికులకు రక్షణ కల్పించాలని, మహిళా రెజ్లర్ల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు పద్మ, శైలజ, కుమారి, మనెమ్మ, విజయ, భానుశ్రీ, మాధవి, కోమల, జయంతి, కృష్ణవేణి, మోహన్ రాణి, ఆశా వర్కర్లు నాగభూషణమ్మ, బుజ్జమ్మ, మణెమ్మ, మీనా తదితరులు పాల్గొన్నారు.

## గోశాల తనిఖీ


గోశాలను పరిశీలిస్తున్న ఈఓ సాగర్‌బాబు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం భరద్వాజతీర్థంలో నిర్వహిస్తున్న గోశాలను గురువారం ఆలయ ఈఓ సాగర్‌బాబు పరిశీలించారు. ఆయన గోశాలలో ఫ్యాన్లు, నీటితొట్టెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గడ్డి నిల్వ కోసం నిర్మించిన షెడ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు మురళీధర్‌రెడ్డి, మల్లికార్జునప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.